విశాలాంధ్ర

తిరుపతి జిల్లా
చిత్తూరు జిల్లా

మంగళవారం 20, మే 2025 | 8 పేజీలు

అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జాతీయ నూతన కార్యవర్గం ఎన్నిక

- వార్త మెయిన్‌లో

మామిడి పరిశ్రమకు బ్యాంకులు సహకరించాలి

జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: మామిడి ఫ్యాక్టరీ యజమానులకు బ్యాంకులు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, బ్యాంకు అధికారులతో కలిసి కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ పర్చువల్ ద్వారా సమీక్షా సమావేశం సోమవారం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ మ్యాంగో పల్ప్ ప్రాసెసింగ్ సంస్థలు గత రెండు సంవత్సరములుగా పల్ప్(జ్యూస్) అమ్ముడుపోక సంస్థల నందు నిల్వలు అధికంగా ఉన్నందున బ్యాంకు వారికి కట్టవలసిన వడ్డీని 6 మాసములు పొడిగించవలసినదిగా గత సమావేశంలో పల్పర్ ఫ్యాక్టరీ యజమానులు కోరినట్లు, ప్రభుత్వ చీఫ్ సెక్రటరీతో మామిడి ప్రాసెసింగ్ యాజమాన్యం ఎదుర్కొంటున్న సమస్యలను వివరించగా సానుకూలంగా స్పందించి ప్రత్యేక డిసిసి జరపాలని చీఫ్ సెక్రటరీ తెలిపినట్లు, అందులో భాగంగా సోమవారం ప్రత్యేక డిసిసి సమీక్ష సమావేశంలో అన్ని బ్యాంకు అధికారులు, మ్యాంగో పల్ప్ ప్రాసెసింగ్ సంస్థలకు 6 మాసముల పాటు వడ్డీని పొడిగించుటకు బ్యాంకుల వారు ఆమోదం తెలిపి ప్రభుత్వానికి సమర్పిస్తామని తెలియజేసారు. ఈ సమావేశంలో ఉద్యానశాఖాధికారి దశరథ రామి రెడ్డి, గుంటూరు లీడ్ బ్యాంక్ మేనేజర్ రవికుమార్, ఇతర బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శతాబ్దాల అనంతరం
శ్రీవారికి అఖండాలు విరాళం

విశాలాంధ్ర-తిరుపతి: రంగనాయకుల మండపంలో విరాళాన్ని అందించిన మైసూరు రాజమాత తిరుమల శ్రీవారికి మైసూరు రాజమాత శ్రీ ప్రమోదా దేవి రెండు భారీ వెండి అఖండాల (అఖండ దీపాలు)ను సోమవారం విరాళంగా అందించారు. ఈ అఖండాలు గర్భగుడిలో వెలిగించే సంప్రదాయ దీపాలు. సుమారు 300 సంవత్సరాల క్రితం అప్పటి మైసూరు మహా రాజు ఇలాంటి దీపాలను ఆలయానికి విరాళంగా అందించినట్లు చరిత్రలో ఉంది. ఇప్పుడు మళ్లీ మైసూరు రాజమాత వాటిని సమర్పించడం విశేషం. ఒక్కో వెండి అఖండం సుమారు 50 కిలోల బరువుంటుంది. తిరుమలలోని రంగనాయకుల మండపంలో ఆమె ఈ భారీ వెండి అఖండాలను అందించారు. టీటీడీ ఛైర్మన్ బి.ఆర్.నాయుడు, అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

స్విమ్స్‌లో రోగుల సహాయార్థం 'స్విమ్స్ సేవ' ప్రారంభం

విశాలాంధ్ర-తిరుపతి: శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) హాస్పిటల్ ఆధ్వర్యంలో సోమవారం నుండి పేషంట్లు వారి సహాయకులకు త్వరిత గతిన సేవలు అందించాలని ఉద్దేశ్యంతో వారి సహాయార్థం 'స్విమ్స్ సేవను' ప్రారంభించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరిం టెండెంట్ డా.రామ్ తెలియజేశారు. ఈ సందర్భంగా స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా. ఆర్.వి.కుమార్ మాట్లాడుతూ... టి.టి.డి.లో కొనసా గుతున్న శ్రీవారి సేవ మాదిరిగానే స్విమ్స్‌లో కూడా ప్రారంభించాలని స్విమ్స్ ఎక్సుర్ట్ కమిటీ ఛైర్మన్ ఐ.వి.సుబ్బారావు మరియు టి.టి.డి. ఛైర్మన్ బి.ఆర్. నాయుడు, ఇ.ఓ. జె.శ్యామలరావు ఐ.ఏ.ఎస్. ఆదేశాల మేరకు స్విమ్స్ యూనివర్శిటీలో 'స్విమ్స్ సేవ' ప్రారం భించినట్లు తెలిపారు. స్విమ్స్ హాస్పిటల్‌లో అందుతున్న దాదాపు 42 విభాగలకు చెందిన వైద్య సేవలకు గాను వివిధ ప్రాంతాల నుండి రోజుకు దాదాపు 1500 మంది పేషెంట్ లు వస్తున్నారని, వీరిలో చాలా మంది గ్రామీణ ప్రాంతాల వారు కావడంతో వీరికి ఎక్కడ ఏ ఏ వైద్య సేవలు అందుతున్నాయో తెలియడంలేదు. అందుకోసం పేషెంట్స్ సౌకర్యర్థం స్విమ్స్ నందు

విద్యానభ్యసిస్తున్న విద్యార్థిని, విద్యార్థులు ఒక బ్యాచ్‌కు 20 మందిని నియమించి వారిని స్విమ్స్ ఓపి.డి బ్లాక్ మరియు శ్రీ పద్మావతి ఓ.పి.డి. బ్లాక్ వద్ద పేషంట్ల ఓ.పి. రిజిస్ట్రేషన్, రక్తపరీక్షలు, ఇతర వైద్య పరీక్షల కోసం వచ్చే పేషంట్లకు సహాయ సహకారాలు అందిచడం కోసం ఈ సేవను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్, కాలేజ్ ఫిజియోథెరపీ ప్రిన్సిపాల్ డా. మాధవి. చీఫ్ మెడికల్ రికార్డ్స్ ఆఫీసర్ వివేకానంద్, మెడికల్ రికార్డ్స్ ఆఫీసర్స్ మురళీ, శిరీష మరియు ఇతర సిబ్బంది మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

యస్వీయులో స్వర్గీయ నీలం సంజీవ రెడ్డి జయంతి

లోడింగ్ అన్ లోడింగ్ హమాలీలకు కార్మికులకు వైద్య శిబిరం నిర్వహించాలి

విశాలాంధ్ర-వి.కోట: లోడింగ్ అన్ లోడింగ్ హమాలీలకు, కార్మికులకు ప్రభుత్వం చే ఉచితంగా వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని జిల్లా నాయకులు చైతన్య తో కలసి మండల కార్యదర్శి తంగరాజ్ సోమవారం జేసి విద్యాధరికి వినతిపత్రం అందజేశారు. అలాగే ఉచితంగా ఇళ్ల స్థలాలు ఇచ్చి హెూసింగ్ కాలనీ ఏర్పాటు చేయాలనీ వినతిపత్రం లో కోరారు. సానుకూలంగా స్పందించిన జేసి విద్యాదరి జూన్ నెలలో వి. కోటలో హమాలీ కార్మికులకు వైద్య శిబిరం నిర్వహిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. హమాలీ వర్కర్స్ యూనియన్ ఆఫీస్ కు ప్రభుత్వ భూమి లో స్థలం కొరకు తహసీల్దార్ కు సిపార్సు చేస్తామని జాయింట్ కలెక్టర్ నాయకులు హామీ ఇచ్చారన్నారు. హమాలీ కార్మికుల జీవన పరిస్థితి ని వివరించి బలహీన వర్గాలకు చెందిన హమాలీ కార్మికులు మండలంలో సుమారు 200 మంది గత 30 ఏళ్లకు పైగా హమాలీ పని ద్వారా జీవిస్తున్నారని వీరికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో భాగస్వామ్యం కల్పించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ సభ్యులు దాము తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ఎంపీటీసీ రాజీనామా

విశాలాంధ్ర-చిత్తూరు: తవణంపల్లి మండల వైసీపీ ఎంపీటీసీ సభ్యుడు బాబు ఎంపీటీసీపదవికి, పార్టీకి రాజీనామా చేశారు. మండల వైస్ ఎంపీపీ ఎన్నికల సందర్భంగా జరిగిన పరిణామాలతో తీవ్ర అసంతృప్తికి లోనైన ఆయన, తన రాజీనామా పత్రాన్ని ఎంపీడీవోకు సమర్పించారు. ఈ సందర్భంగా తవణంపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాబు మాట్లాడుతూ పార్టీ కోసం తాను ఎన్నో సంవత్సరాలు కష్టపడి పనిచేశానని, నిస్వార్థంగా పార్టీకి సేవలు అందించానని గుర్తు చేశారు. అయితే సోమవారం జరిగిన మండల వైస్ ఎంపీపీ ఎన్నికలలో బీసీ వర్గానికి అన్యాయం జరిగిందని, పార్టీలో తగిన గుర్తింపు లేకపోవడంతో తాను తీవ్ర నిరాశకు గురయ్యానని వెల్లడించారు. బీసీ వర్గానికి చెందిన తనకు అన్యాయం జరిగినా పార్టీ పెద్దలు స్పందించకపోవడంతో పార్టీలో కొనసాగడం సబబుకాదని భావించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

మైనర్ బాలిక అదృశ్యంపై ఫిర్యాదు

విశాలాంధ్ర-కోట: కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలిక అదృశం కావటంతో ఆదివారం బాలిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాలిక తల్లిదండ్రులు వివరాల మేరకు ఆదివారం బయటికి వెళ్ళిన తమ కుమార్తె సాయంత్రం వరకు తిరిగి రాకపోవడంతో చుట్టుపక్కల విచారించినా ఆచూకీ తెలియకపోవడం తో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

ఆధార్ నమోదు కేంద్రం మూసివేతపై నిరసన

విశాలాంధ్ర-కోట: కోట మండల పరిషత్ ఆవరణలో ఏర్పాటు చేసి ఉన్న ఆధార్ నమోదు కేంద్రం మూసివేసి ఉంచడం పై సోమవారం గిరిజనులు నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత వారం రోజులుగా ఆధార్ నమోదు కొరకు కార్యాలయం వద్దకు వస్తున్నప్పటికి కార్యాలయం మూసివేసి ఉంటున్నారని దీనిపై తమకు సమాచారం ఇచ్చే వారు కూడా లేకపోవటం తో రోజు చార్జీలు పెట్టుకొని కూలి పనులు వదులుకొని రావాలిసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఆధార్ కేంద్రాన్ని సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

డ్వాక్రా సంఘాల మహిళలకు

కలగానే బ్యాంకు లింకేజ్ రుణాలు

- పెద్ద అడ్డంకిగా మారుతున్న సిబిల్ స్కోరు, టెక్నికల్ లోపాలు
- నీరు గారుతున్న ప్రభుత్వ ఆశయాలు

విశాలాంధ్ర-గుడిపాల: ప్రభుత్వం మహిళల ఆర్థిక శక్తీకరణకు తీసుకువచ్చిన డ్వాక్రా (స్వయం సహాయక సంఘాల) రుణాల స్కీములు కేవలం ఆశలకే పరిమితమవుతున్నాయని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకు లింకేజ్ ద్వారా శ్రీనిధి వివో ద్వారా రుణాలు అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం, సివిల్ స్కోరు వంటి అడ్డంకులు, టెక్నికల్ లోపాల వల్ల నీరుగారిపోతోంది. మండల వ్యాప్తంగా 800కు పైగా డ్వాక్రా సంఘాలు ఉన్నప్పటికీ, గత రెండు నెలలుగా వాయిదాలు పూర్తిగా చెల్లించిన మహిళలకూ కొత్త రుణాలు మంజూరు కావడం లేదు. వెలుగు అధికారుల తీరుపై మహిళలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. "ఆడిటింగ్ యాప్ల అప్డేషన్, ఆన్లైన్ సర్వర్లు పనిచేయడం లేదు" అనే కారణాలతో రుణాలు జాప్యం అవుతున్నా యట. రుణాల మంజూరు ఆలస్యం కావడం వల్ల మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను కోల్పోతున్నారు. ఈ నేపథ్యంలో బాధితులు సంబంధిత అధికారులు తక్షణం స్పందించి, బ్యాంకు లింకేజ్ రుణాల మంజూరును వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

హక్కులు కల్పించారు... రికార్డులలో నమోదు మరిచారు

1బి, అడంగల్ కోసం రైతులకు తప్పని తిప్పలు

విశాలాంధ్ర-బాలాయపల్లి: మండలంలోని కోటంబేడు గ్రామం లోని 42 మంది 1982 సంవత్సరంలో ఎస్సీ లకు సర్వే నంబర్ 224 నుండి 231 వరకు గల సర్వే నంబర్ ల భూమిలో ఒక్కొక్కరికి 1.95 ఎకరాలు చొప్పున హక్కులు కల్పించారు. నాడు హక్కులు కల్పించిన అధికారులు రికార్డు లలో నమోదు చేయడం మరిచారు. వెబ్ ల్యాండ్ లో తమ పేర్లు నమోదు చేయాలనీ ఏళ్ల తరబడి కార్యాలయం చుట్టు తిరుగుతున్నా తమ భాద ను పట్టించుకునే వారు కరువయ్యారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం బిఎస్పి నాయకులు రాపూరు అబ్రహం ఆధ్వర్యంలో తహసీల్దార్ విజయలక్ష్మి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వెబ్ ల్యాండ్ నందు 1బిలు నమోదు చేసి పాసుపుస్తకాలు మంజూరు చేయాలన్నారు. 1బి లు లేకపోవడం వలన ఏళ్ల తరబడి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు నోచుకోవడం లేదన్నారు. ఇకనైనా వారి పేర్ల ను వెబ్ ల్యాండ్ నందు నమోదు చేసి న్యాయం చేయాలన్నారు.

ధ్వజారోహణంతో ప్రారంభమైన కార్వేటినగరం శ్రీ వేణుగోపాలస్వామివారి బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర-తిరుపతి: కార్వేటినగరం శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం ఉదయం 9.15 గం.ల నుండి 9.45 గం.ల మధ్య మిథున లగ్నంలో వైభవంగా ప్రారంభమయ్యాయి. వేదపండితుల మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాలు, భక్తుల గోవిందనామస్మరణ నడుమ గరుడ చిత్రంతో కూడిన ధ్వజపటాన్ని ధ్వజస్తంభంపై ప్రతిష్ఠించారు. అంతకుముందు ఉదయం 5.30 నుండి 9.00 గంటల వరకు ధ్వజప్రతిష్ఠ, రక్షాబంధనం, భేరీతాడనం, నవసంధి, బలిహారణం, తిరుమాడ వీధి ఉత్సవం సాగింది. రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ధ్వజపటం, చక్రత్తాళ్వార్, పరివార దేవతలు బంగారు తిరుచ్చిపై నాలుగు మాడ వీధుల్లో విహరించారు. ఈ ఊరేగింపు ద్వారా బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను స్వామివారు ముందుగా పర్యవేక్షించి, 18 గణాలను, ముక్కోటి దేవతలను బ్రహ్మోత్స వాలకు ఆహ్వానిస్తారని ప్రతీతి. ఈ రోజు రాత్రి 7 నుండి 9 గం.ల వరకు స్వామివారు పెద్ద శేష వాహనంపై విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు. స్థల పురాణం - ఆకాశరాజు కుమార్తె పద్మావతీ దేవి కలియుగ దైవం శ్రీనివాసుల పరిణయా నంతరం ఆకాశ రాజు స్వర్గస్థుడు కాగా, అతని కుమారుడు వసుదాసుడు సంతాన హీనుడై పూర్వము తమ పూర్వులకు అర్ధరా జ్యం ఇచ్చిన నారాయణ రాజు మునిమను మడైన వేంకటరాజునకు నారాయణపుర రాజ్యమును అప్పగించి తాను వేంకటాచల మున తపస్సుచేసి శ్రీనివాసుని పాదారవింద ముల ప్రాప్తి పొందగోరెను. వేంకటరాజు వంశమున వేంకట పెరుమాళ్రాజు తన పరిపాలన కాలమందు ఈ కార్వేటినగర నిర్మాణమును గావించి తిరుమలలో శ్రీ వేంకటాచలపతితో కూడి పూజింపబడుచున్న శ్రీ రుక్మిణీ సత్యభామా సమేత శ్రీ వేణుగోపాలస్వామి దేవతామూర్తులను తెప్పించి వేఖానసులవారిచే ప్రతిష్టింపజేసెను. ఈ ఆలయ నిర్వహణను రాజుల పరిపాలనానంతరం 1936 సంవత్సరం నుండి దేవాదాయ శాఖ నిర్వహించి, తదుపతి 1989 ఏప్రిల్ 10న తిరుమల తిరుపతి దేవస్థానమునకు అప్పగించబడినది. ఈ ఆలయంలో స్వామివారు సంతాన వేణుగోపాలస్వామిగా ఎంతో ప్రసిద్ధి పొందినారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో బి.నాగరత్న, ఆలయ అర్చకులు తరణ్ కుమార్, గోపాలా చార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ జీ.సురేష్ కుమార్, పలువురు భక్తులు పాల్గొన్నారు.

ఆదర్శనీయులు కామ్రేడ్ పుచ్చపల్లి సుందరయ్య

విశాలాంధ్ర-పుత్తూరు: కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సమాచార హక్కుల ఆధ్వర్యంలో పుత్తూరు పట్టణ పరిధిలో సుందరయ్య నగర్‌లో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సభ అధ్యక్షత వహించిన కే.హేమలత ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి మా సుందరయ్య నగర్ లో నిర్వహించడం మా అందరికీ గర్వకారణం అని ఆమె తెలిపారు. సభను ఉద్దేశించి సమాచార హక్కుల వేదిక కార్యదర్శి కె.మురగారెడ్డి మాట్లాడుతూ రాజకీయాలు ప్రజల సేవలు సుందరయ్య నుండి నేర్చుకోవాలని ఈ తరం రాజకీయ నాయకులు ప్రజలకు చెందాల్సిన భూములు డబ్బులు దోచుకుంటున్నారని, అలా కాకుండా ఆదర్శవంతమైన రాజకీయాలు సుందరయ్య నుండి నేర్చుకొని రాబోయే తరాలకు ఆదర్శవంతంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కుల వేదిక నాయకులు కె.మురగారెడ్డి, హేమలత, లక్ష్మీపతి, రామ్మూర్తి, పడయ్యప్ప, రాజు, గోపాల్, మల్లయ్య, సాయి, బాబు, పలని, చిన్న తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం నిత్య అన్నదాన సత్రం కమిటీ నియామకం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాయలసీమ అగ్నివన్నీ కుల క్షత్రియ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మల్లికార్జున స్వామి సన్నిధానంలో నూతనంగా నిర్మించబోయే నిత్య అన్నదాన సత్రం కమిటీని ప్రకటించారు. అందులో భాగంగా శ్రీకాళహస్తి నుంచి శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మల్లెంబాకం మునికృష్ణారెడ్డిని నియమిస్తున్నట్లు రాయలసీమ రాష్ట్ర అగ్ని వన్నెకుల క్షత్రియ అధ్యక్షులు బలరామిరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మల్లెంబాకం మునికృష్ణారెడ్డి మాట్లాడుతూ శ్రీశైలంలో భక్తుల సౌకర్యార్థం నిర్మించబోయే నిత్య అన్నదాన సత్రం కమిటీ లో శ్రీకాళహస్తి నియోజవర్గం నుంచి మమ్మల్ని ఎంపిక చేయటం చాలా సంతోషంగా ఉందని దానికి అనుగుణంగా మా వంతు సహాయ సహకారాలతో పాటు నిత్య అన్నదాన సత్ర నిర్మాణానికి కషి చేస్తామని తెలిపారు. శ్రీకాళహస్తి నియోజవర్గం నుంచి మప్పేటి నాదమునిరెడ్డి ఏర్పేడు మండలం నుంచి జయశంకర్ రెడ్డి మునస్వామి రెడ్డిలను కూడా ఎంపిక చేయటం హర్షించదగ్గ విషయమని తెలిపారు.

గ్రామీణ అభివృద్ధిపై దృష్టి

విశాలాంధ్ర-గుడిపాల: జిల్లా నీటి యాజమాన్య సంస్థ సహాయ పతక సంచాలకులు డాక్టర్ బండారు సుబ్రహ్మణ్యం సోమవారం గుడిపాల మండలంలో నిర్వహించిన సమావేశంలో క్షేత్ర సహాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన పలు ముఖ్యమైన అభివృద్ధి సూచనలు చేశారు. ప్రతి గ్రామ పంచాయతీలో కనీసం 100 మంది శ్రామికులతో పనులు ప్రారంభించాలని సూచిస్తూ, సోక్ పిట్స్, కంపోస్ట్ పిట్స్, పశువుల నీటి తొట్లు, షెడ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తిచేయాలని ఆదేశించారు. అలాగే ఐదు ఎకరాల లోపు భూమి కలిగిన చిన్న రైతులకు పండ్లతోటల అభివృద్ధికి మద్దతు ఇవ్వాలని పేర్కొన్నారు. ముఖ్యంగా మామిడి, జామ, సపోటా, అలనేరేడు, కొబ్బరి, నిమ్మ, డ్రాగన్ ఫ్రూట్ లాంటి వృక్షాలను ప్రోత్సహించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన ఆది లక్ష్మాంబాపురం గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన పశువుల నీటి తొట్టిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గుర్రప్ప నాయుడు ఏపీవో శ్రీనివాసులు, జేఈ మునిరత్నం, సాంకేతిక సహాయకులు సుందర్, బీఎఫ్టీ చంద్రశేఖర్, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

రహదారి విస్తరణ పనుల్లో కాలువ తొలగింపు

ఇళ్ల ముందు నిలిచిన వర్షపు నీరు

విశాలాంధ్ర-పెద్దపంజాణి: రహదారి విస్తరణ పనుల్లో మురుగు నీటి కాలువను తొలగించడంతో వర్షపునీరు ఇళ్ళ ముందు నిలిచి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మండలంలోని బసవరాజు కండ్రిగలో కొన్ని కుటుంబాలకు చెందిన ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు రెండేళ్ల క్రితం పలమనేరు-మదనపల్లి జాతీయ రహదారి విస్తరణ పనులు చేపట్టారు. ఆ సమయంలో బసవరాజు కండ్రిగ వద్ద ఉన్న బస్సు షెల్టర్, గ్రామం పేరును సూచించే సూచిక బోర్డు, హరహదారి ప్రక్కన ఉన్న మురుగునీటి కాలువను తొలగించి, విస్తరణ పనుల అనంతరం మళ్లీ అవి ఏర్పాటు చేస్తామని అప్పుడు అధికారులు తెలియజేశారు. అయితే మరుగునీటి కాలువ కొంతమేరకు వేసి పనులను ఆపేశారు. బస్సు షెల్టర్, గ్రామం పేరును సూచించే సూచిక బోర్డును ఇప్పటివరకు ఏర్పాటు చేయలేదు. ఈ నేపథ్యంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు వర్షపు నీరంతా ఇళ్ళ ముందు నిలిచిపోతుండడంతో దోమలు వ్యాప్తి చెంది రోగాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మరుగునీటి కాలువ, గ్రామం పేరు గల సూచిక బోర్డు, బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా జాతీయ రహదారి ఈఈ సలాం దృష్టికి కోగిలేరు సర్పంచ్ రమేష్ బాబు ఈ విషయాలను తీసుకెళ్లగా ఆయన పదహైదు రోజు లోపల పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

మమ్మల్ని కాపాడండి సారూ!

కలెక్టర్ ప్రజా వేదికలో మహిళ ఆవేదన

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుపతి జిల్లా, బుచ్చినాయుడు కండ్రిగ మండలం, రాచెరువు పంచాయతీ పరిధిలోని, తాహా నగర్ గ్రామంలో నివసిస్తున్న చెంగమ్మ కలెక్టర్ ముందు వీఆర్వో టిడిపి నాయకుడి నుంచి తమను కాపాడాలని విజ్ఞప్తితో ఆవేదన వ్యక్తం చేశారు. రాచెరువు పంచాయతీ వీఆర్వో తిరుమలేశు, టిడిపి నాయకులు మురళిలు తాము ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం నుంచి తీసుకున్న ఇంటి స్థలాన్ని పాఠశాల కోసం ఇమ్మని పదేపదే తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆమె కలెక్టర్ కు తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా తమ అనుభవంలో ఉన్న ఇంటి స్థలాన్ని పట్టా నెంబర్ 147/2016, 2016 సంవత్సరం మార్చి నెలలో ప్రభుత్వం తమకు పట్టా మంజూరు చేసిందని ఇప్పుడు టిడిపి నాయకుడు, వీఆర్వోను కలుపుకొని మా స్థలాన్ని లాక్కోటానికి ప్రయత్నిస్తున్నారని, అందులో భాగంగా ప్రశ్నించిన తమపై దాడి చేశారని ఆమె కలెక్టర్ తెలిపింది. టిడిపి నాయకుడు, వీఆర్వో నుంచి తమకు ప్రాణహాని ఉందని వారినుంచి తమను కాపాడాలని కలెక్టర్ ను వేడుకొంది.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయనిధి నుండి మంజూరైన 12 లక్షల 90 వేల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే సునీల్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో ఉన్న పేదవారు హాస్పిటల్ ఖర్చుల కొరకు అప్పులు చేసి వైద్యం చేసుకుంటున్నారని వారికి సీఎం సహాయనిధి ద్వారా ఇప్పటికే అనేక మందికి ఆర్థిక సహాయం అందించడం సంతోషంగా ఉందని అన్నారు. ఇంకా ఎవరైనా సీఎం సహాయనిది నుండి ఆర్థిక సహాయం కావాలంటే తమ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. నాయకులు పార్టీ కార్యాలయంలో కూర్చోకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించినప్పుడే గుర్తింపు ఉంటుందని టిడిపి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. రాబోయే రోజుల్లో ఇచ్చిన హామీలన్నీ కచ్చితంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నెరవేరుస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వర రెడ్డి, మోహన్ రెడ్డి, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

తవనం పల్లె నూతన ఎంపీడీవోగా హరి ప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-పూతలపట్టు: చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గంలోని తవనంపల్లె మండలానికి నూతన ఎంపీడీవోగా హరి ప్రసాద్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఆయన గతంలో అన్నమయ్య జిల్లా పెనుములూరు మండలంలో డిప్యూటీ ఎంపీడీవోగా సేవలు అందించారు. అన్నమయ్య జిల్లా నుండి బదిలీపై తవనంపలి మండలం మనకు వచ్చిన టి.హరి ప్రసాద్ రెడ్డి మండలం అభివృద్ధికి శ్రమించి అందరినీ కలుపుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

టౌన్ ప్లానింగ్ అధికారిపై చర్యలు తీసుకోవాలి

మునిసిపల్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా

విశాలాంధ్ర-తిరుపతి: నగరంలో వీధి విక్రయదారులపై టౌన్ ప్లానింగ్ అధికారి చేస్తున్న దౌర్జన్యాలు షాపుల తొలగింపుకు వ్యతిరేకంగా ఏఐటియుసి సిపిఐ వీధి విక్రయిదారుల కార్మిక ఫెడరేషన్ల ఆధ్వర్యంలో మునిసిపల్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ సిపిఐ నగర కార్యదర్శి విశ్వనాథమ్ లు మాట్లాడుతూ తిరుపతి నగరంలో వీధి విక్రయదారుల కడుపులు కొట్టి జనసేన నాయకులకు ఆదాయ వనరులు సమకూర్చడమే ప్రధానమైన పనిగా టౌన్ ప్లానింగ్ అధికారి పనిచేస్తున్నారని దీనికి వ్యతిరేకంగా మునిసిపల్ కమిషనర్ స్పందించాలని వారు డిమాండ్ చేశారు. తిరుపతి టౌన్ పరిధిలో బిల్డింగులు ఒక అంతస్తుకు రెండు అంతస్తులకు పరిమిషన్ తీసుకుని ఐదు అంతస్తుల భవన నిర్మాణాలు జరుగుతున్న వాటి జోలికి వెళ్లే ధైర్యం లేకుండా. కార్పొరేషన్ పరిధిలో ఫుట్ పాత్ లను ఆక్రమించి పార్కింగ్ స్థలాలుగా నిర్వహిస్తున్న పెద్ద పెద్ద హెూటల్స్ నిర్వాహకుల వద్దకు వెళ్లే ధైర్యం లేక తిరుపతి నగరంలో కూతమి నేతలు వీధి విక్రయదారుల పైన ఆటో కార్మికుల పైన దందాలు వసూలు చేస్తున్న వారిపై కంప్లైంట్ చేసే ధైర్యం లేని టౌన్ ప్లానింగ్ అధికారి వీరి విక్రయదారులపై మాత్రం జెసిబి లతో ట్రాక్టర్లతో మునిసిపల్ కార్మికులను తీసుకువెళ్లి దౌర్జన్యాలు చేయడం సరైనది కాదని వారు అన్నారు. 2014 వీధి వర్తక వ్యాపార చట్టం ఉన్న దానిని అమలు చేయవలసిన అధికారులు అమలు చేయక వీధి వ్యాపారస్తులపై షాపులు తొలగింపుకు పూనుకోవడం సరైనది కాదని వారికి ప్రత్యామ్నాయ స్థలాలు చూపాలని నోటీసులు ఇవ్వాలని వారికి సరైన అవగాహన కల్పించాలని అలాకాకుండా దౌర్జన్యపూరితంగా తొలగించాలంటే ఏఐటియుసి ఎర్రజెండా చూస్తూ ఊరుకోదని వారు హెచ్చరించారు. ధర్నా అనంతరం కమిషనర్‌ని కలిసిన నాయకులు సమస్యలను వివరించడం జరిగింది. టౌన్ ప్లానింగ్ అధికారిపై తీవ్రస్థాయిలో కమిషనర్ మండిపడ్డారు. సమస్యను సానుకూలంగా స్పందించాలని వారికి ప్రత్యామ్నాయ స్థలాలు చూపాలని తెలియజేశారు. తిరుపతి కార్పొరేషన్ పరిధిలో కొన్ని షాపులపై మరోసారి జాయింట్ మీటింగ్‌ను ఏర్పాటు చేసి చర్చించుకుని సానుకూలమైన దీతిలో తిరుపతి అభివృద్ధికి సహకరించాలని నాయకులను ఆయన కోరారు అందుకు నాయకులు అంగీకారం తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి ఎన్‌డి రవి అధ్యక్షత వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు జే.రామచంద్రయ్య.. ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి వీధి విక్రయదారుల కార్మిక ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శివకుమార్ ఏఐటియుసి నగర అధ్యక్షులు కేవై రాజా జిల్లా ఆఫీస్ బేరర్స్ వైఎస్ మనీ. నగర నాయకులు మహేంద్ర శ్రీనివాసులు సురేష్ వెంకటేష్ బాబు రవి. కిషోర్ బాలాజీ సుధాకర్ రమేష్ ఎలుమలై సంజీవయ్య తులసిరాం భద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

టిడిపికి ఓట్లు వేసినందుకు
తాగునీరు బంద్

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో తిమ్మిరెడ్డిపల్లె బీసీ కాలనీవాసుల ఫిర్యాదు

విశాలాంధ్ర-చిత్తూరు: తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేశామనే నెపంతో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ సభ్యురాలు తాగునీటి బోరుకు మోటారు అమర్చకుండా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని గంగాధరనెల్లూరు మండలం పాపిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ తిమ్మిరెడ్డిపల్లె బీసీ కాలనీవాసులు ఆరోపించారు. సంబంధిత కాలనీవాసులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాధరికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ బీసీ కాలనీలో సుమారు 40 కుటుంబాలు జీవిస్తున్నాయని తెలిపారు. ఇందులో మెజారిటీ కుటుంబ సభ్యులు ఏడాది క్రితం జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేశారన్నారు. ఈ కారణంతో తమకు తాగునీరు అందించేందుకు ప్రభుత్వ నిధులతో వేసిన బోరుకు మోటారు అమర్చకుండా గ్రామ సర్పంచ్ పార్థసారధిరెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు భారతి, మరి కొందరు వైకాపా నాయకులు నిర్లక్ష్యం చేస్తున్నారని వాపోయారు. కాలనీలో ఉన్న చేతి పంపు సైతం మరమ్మతులకు గురికావడంతో, తాగునీటి ఎద్దడి అధికమవుతోంద న్నారు. ఈ నేపథ్యంలో కాలనీకి సమీపంలో ఉన్న వ్యవసాయ పొలాలకు వెళ్లి తాగునీరు తెచ్చుకునే పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. అదే విధంగా పాపిరెడ్డిపల్లికి చెందిన పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వారి అనుచరులు బయ్యారెడ్డి చెరువు నుంచి ఇరగమరెడ్డి చెరువుకు అనుసంధా నమైన సప్లై ఛానల్‌ను ఆక్రమించుకుని తమ పొలాల్లో కలిపేసుకున్నారని ఆరోపించారు. దీంతో వర్షాలు కురిసిన సమయంలో సప్లై ఛానల్ లేకపోవడంతో వరద నీరు తమ పొలాలపైనే ప్రవహిస్తూ .పంటలను నాశనం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా సప్లై ఛానల్ లేకపోవడంతో తమ పొలాలకు దారి సైతం లేకుండా పోతోందని వాపోయారు. ఈ విషయంగా గతంలో జెసికి రెండు పర్యాయాలు, గంగాధరనెల్లూరు మండల తహసిల్దార్ కు ఒక పర్యాయం ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు గ్రామంలో తాగునీటి బోరుకు మోటారు ఏర్పాటు చేయడంతో పాటు, గ్రామంలోసర్వే చేయించి ఆక్రమణకు గురైన చెరువు సప్లై ఛానల్ ను బాగు చేయించాలని కోరారు.

శాస్త్రోక్తంగా మృత్యుంజయస్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలోని మృత్యుంజయ స్వామికి సోమ వారం శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గణపతిపూజ, కలశ స్థాపన పూజలు చేశారు. అనంతరం స్వామివారికి చందనం, నారికేళ్ల, పసుపు, కుంకుమ, విభూది వంటి వాటితో అభిషేకాలు చేశారు. అనంతరం సుందరంగా అలంకరిం చారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించు కుని మొక్కులుచెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, వేదపండితులు తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం పరిమళించిన వేళ..
పిడుగుపాటు బాధితులకు సహాయం

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మండలంలోని బండమీద ఇల్లు గ్రామానికి చెందిన ఎన్ శ్యామల గంగాధరం లకు చెందిన ఇంటిపై శనివారం రాత్రి కురిసిన వర్షాలకు పిడుగు పడి ఇల్లు దెబ్బతింది.ఇంటిలో ఉన్న సామగ్రి పూర్తిగా కాలి బూడిదయ్యాయి. దీంతో సుమారు లక్ష రూపాయలు ఆస్తి నష్టం జరిగిందని స్థానికులు చెప్పారు. విషయం తెలుసుకున్న పచ్చికాపల్లం శ్రీలక్ష్మి బ్రాంచెస్ అధినేత ప్రసాద్ స్పందించి తన సహృదయంతో సోమవారం సాయంత్రం బాధితులను పరామర్శించి 5 వేలు రూపాయలు, నగదును, బియ్యం తో పాటు వివిధ రకాల వంట సామాగ్రిని అందజేసి చేయూతనిచ్చారు. శ్రీ లక్ష్మి బ్రాంచెస్ అధినేత ప్రసాద్‌కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

భార్యాభర్తల గొడవలు భర్తకు రిమాండ్ విధించిన కోర్టు

విశాలాంధ్ర-పెనుమూరు: మండలంలోని మఠంపల్లి గ్రామానికి చెందిన రామ్మూర్తి ఆచారి కుమార్తె జోష్నాను చిత్తూరుకు చెందిన నాగరాజుకి వివాహం చేసినారు. గత కొంతకాలంగా జోష్నాకి నాగరాజుకి మనస్పర్థలు రావడంతో గొడవలు జరిగే అన్నారు. ఏ గొడవల నేపథ్యంలో చిత్తూరు మహిళా పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా నాగరాజు అనే వ్యక్తి మఠంపల్లి కొచ్చి రామ్మూర్తి దౌర్జన్యం చేసి కత్తితో గాయాలు చేయడంతో రామ్మూర్తి పెనుమూరు పోలీస్ స్టేషన్ సంప్రదించగా ఎస్ఐ రామచంద్రయ్య కేసు నమోదు చేసి నాగరాజును కోర్టుకు హాజరపరిచారు. చిత్తూరు కోర్ట్ నందు అతనికి రిమాండ్ విధించడం జరిగిందన్నారు.

పకడ్బందీగా ఓపెన్ ఇంటర్, పది సప్లిమెంటరీ పరీక్షలు

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుపతి జిల్లా నందు పదవ తరగతి సప్లిమెంటరి తెలుగు పరీక్షలకు సంబంధించి 1647 మంది విద్యార్థులకు గాను 1181 మంది హాజరైనట్లు 466 మంది గైర్హాజరు అయినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఓపెన్ (ఏపిఓఎస్ఎస్) ఇంటర్మీడియట్ ఇంగ్లీష్ పరీక్ష కు సంబంధించి 167 మందికి గాను 142 మంది హాజరు అయి 25 మంది గైర్హాజరు కావడం జరిగినది. ఈ రెండు పరీక్షలకు సంబంధించి జిల్లా విద్యా శాఖాధికారి వారు 2 పరీక్షా కేంద్రములను ఫ్లయింగ్ స్క్వాడ్ 6 మంది ఎగ్జామినేషన్ అసిస్టెంట్ కమిషనర్ కలిపి 24 పరీక్ష కేంద్రములను పరిశీలిస్తున్నామన్నారు. జిల్లా నందు 31 పరీక్ష కేంద్రములలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా పరీక్షలు నిర్వహించడం జరిగినవని జిల్లా విద్యా శాఖాధికారి ఆ ప్రకటనలో తెలియజేశారు.

కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్యకు ఘన నివాళి

విశాలాంధ్ర-సత్యవేడు: కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతిని సత్యవేడు స్థానిక సిపిఎం కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. సోమవారం సిపిఎం మండల కార్యదర్శి మెలుగు రమేష్ ఆధ్వర్యంలో పార్టీ సభ్యులు కార్మిక సంఘ నాయకులు మధ్య ఎర్ర జెండాను ఎక్కుపెట్టి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, పీడిత ప్రజల ప్రియతమ నేత అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి తరానికి మార్గదర్శకమని అన్నారు. భూస్వామ్య దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా, పాలకవర్గాల ప్రజా వ్యతిరేక విధానాలపై సుందరయ్య చేసిన అలుపెరగని పోరాటం ఆయనను చరిత్రలో చిరస్థాయిగా నిలిపాయని అన్నారు. అనేక నిర్బంధాలను ఎదుర్కొని నిలబడ్డారని, జైలు జీవితాన్ని గడిపారని ఆయన గుర్తు చేశారు. సుందరయ్య జీవితం స్పూర్తిదాయకమని, ఆయన ఆశయ స్పూర్తితో ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలకు సిపిఎం శ్రేణులుసిద్ధం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు టి.మురళి, తిరుమలరెడ్డి, మునస్వామి, అమూల్ రోస్లిన్, సుశీల, కొల్లాపరి దళితులు పాల్గొన్నారు.

తవణంపల్లి వైస్ ఎంపీపీగా అనసూయమ్మ

విశాలాంధ్ర-పూతల పట్టు: చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం తవనం పల్లెలో వైస్ ఎంపీపీ రెండవ స్థానానికి ఈరోజు ఎన్నికలు జరగగ వైఎస్ ఆర్సిపి అభ్యర్థి అనసూయమ్మను సభ్యులందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ తనకు.. ఈ పదవిని అప్పగించినందుకు పదవికి తన వంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు. నాకు ఈ పదవిని అప్పగించినందుకు పార్టీకి కష్టపడి నా వంతు కృషి చేసి పనిచేస్తానని నన్ను ఎన్నుకున్న సభ్యులకు మండల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ జరుగునున్న స్థానిక ఎన్నికల్లో కష్టపడి పార్టీకి మెజార్టీతో గెలుపు సాగించ చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పట్నం ప్రతాపరెడ్డి, ఎంపీటీసీలు, జడ్పిటిసి, వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తొట్టంబేడు టీడీపీ అధ్యక్షులుగా రావిళ్ల మునిరాజానాయుడు

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం తెలుగు దేశం పార్టీ అధ్యక్షులుగా రావిళ్ల మునిరాజానాయుడును సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గాలి మురళి నాయుడు మూడు పర్యాయాలు మండల అధ్యక్షులుగా ఉండటంతో... పార్టీ నిబంధనల మేరకు ఆయన్ను మార్చారు. గాలి మురళినాయుడు స్థానంలో రావిళ్ల మునిరాజా నాయుడుకు అవకాశం కల్పించారు. నూతన అధ్యక్షులుగా నియమించబడిన రావిళ్ల ముని రాజానాయుడును శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి అభినందించడంతో పాటు శుభాకాంక్షలు తెలియచేశారు. పూర్వపు అధ్యక్షులు గాలి మురళి నాయుడును కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యానవన పంటల వైపు ఏజెన్సీ గిరిజనులు

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం వెంగమార్లపల్లి పంచాయతీ కల్లిగుట్టకు చెందిన గిరిజనులు ఉద్యానవన పంటల వైపు మొగ్గు చూపుతున్నారు. బంతి చామంతి మల్లి జాజి ఉద్యానవన పంటలతో పాటు సపోటా దానిమ్మ మామిడి అల్లనేరేడు జామ వంటి పంటలను పండిస్తున్నారు. చామంతి పూల తోటలను వేసి లాభాలు పొందుతున్నట్లు కల్లిగుట్ట పరిసర ప్రాంతాలలోని గిరిజన రైతులు తెలియజేస్తున్నారు. ఇదే కాకుండా పాడి పరిశ్రమంలో భాగంగా ఫారం గడ్డిని పెంచుతూ తద్వారా పాల ఉత్పత్తిని పెంచి డైరీలకు వేసి ఆర్థికంగా పుంజుకుంటున్నారు. గ్రూపుల సహాయంతో ఆర్థికంగా ఎదుగుతున్నట్లు కల్లిగుట్ట వాసులు తెలియజేస్తున్నారు. తమ గ్రామంలో త్రాగు నీటి సౌకర్యం మాత్రం కొద్దిగా తక్కువ ఉన్నట్లు, కరెంటు దీపాలు సరిగా వెలగడం లేదని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. కొన్ని రోజులకు పూర్వమే కడతట్లపల్లి నుండి కలిగుట్ట కు సిమెంటు రోడ్డు పూర్తయినది పూర్తయిన ఈ రోడ్డు వారికి ఎంతో సౌకర్యవంతంగా ఉన్నదని, ఇంతకు పూర్వం జ్వరాలు వచ్చిన ఆపదలు వచ్చినా ఇక్కడి నుండి మండల కేంద్రానికి వెళ్లడానికి నానా అవస్థలు పడేవారని, రోడ్డు వేయడంతో ఎంతో సౌకర్యవంతంగా ఉన్నదని వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు ఎంతగానో సహాయ సహకారాలు అందిస్తున్న ట్లు వారు తెలియజేస్తున్నారు.

చెరువు పనుల్లో నాణ్యత లేదని కలెక్టర్ కు ఫిర్యాదు

విశాలాంధ్ర-పుంగనూరు: మండల పరిధిలోని వనముల దిన్నె పంచాయతీ పరిధిలో ఉన్న ఏడూర్లు చెరువు పనులు నాణ్యత లోపించిందని దీనివలన వచ్చే వర్షాలకు చెరువు కట్ట తెగిపోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందని టిడిపి నేత పెద్ద మోహన్ నాయుడు మీడియాకు తెలియజేశారు. నాయకులు తూతూ మంత్రంగా పనులు చేసి బిల్లులు దండుకోవాలని చూస్తున్నారన్నారు. దీనిపై వెంటనే విచారణ జరపాలని కోరగా జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించడం జరిగిందన్నారు. కానీ జల వనరుల శాఖ డి ఈ తూతూ మంత్రంగా పనులు పరిశీలించి కాంట్రాక్టర్ ఇచ్చిన కాసులకు కక్కుర్తి పడి అన్ని సక్రమంగా ఉన్నాయని తప్పుడు నివేదికలు ఉన్నతాధికారులకు పంపడం జరిగిందన్నారు. దీనివలన లక్షల రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం కావడం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి ఉన్నతాధికారి ద్వారా ఏడూర్లు చెరువు పనులను పరిశీలించాలని కోరుతున్నామన్నారు.

ఖాదర్ షావలి 41వ ఉరుసు మరియు గంధమహోత్సవం

విశాలాంధ్ర-నాయుడుపేట:-తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణ పరిధిలోని చిన్నదర్గా సమీపంలో ఉన్నటువంటి ఖాదర్ షావలి చిన్న దర్గా ఉరుసు మరియు గంధ మహోత్సవం ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నాము. కావున భక్తులు అందరూ ఈ కార్యక్రమానికి విచ్చేసి తరంచి ఖాదర్ షావలి కృపకు పాత్రులు కాగలరని కోరుకుంటున్నాము. 29/05/2025.. గురువారం రాత్రి.గంధ మహోత్సవం.. 30/05/2025 .శుక్రవారం మధ్యాహ్నం ..అన్నదానం...కావున ఈ కార్యక్రమానికి యావత్ మంది భక్తులు విచ్చేసి జయప్రదం చేయవలసిందిగా కోరడమైనది.

న్యాయం కోసం అంధుడి కలెక్టరేట్ వద్ద నిరసన

విశాలాంధ-చిత్తూరు: ప్రభుత్వ నియామకాల ప్రక్రియలో భాగంగా ఆప్కాస్ ద్వారా అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల కల్పనలో మెరిట్, న్యాయాన్ని ప్రామాణికంగా చూడాల్సిన అధికారులు అందుకు విరుద్ధంగా వ్యవహరించి చూపులేని అభ్యర్థిని అన్యాయానికి గురి చేశారు. చిత్తూరు జిల్లాలోని ఓ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో పోస్టుమార్టమ్ అసిస్టెంట్ ఉద్యోగానికి దరఖాస్తు చేసిన రామచంద్రాపురం మండలం, కూనేపల్లి గ్రామానికి చెందిన కె.రమేష్ మెరిట్ ఆధారంగా ఉద్యోగానికి ఎంపికయ్యాడు. అయితే ఇంటర్వ్యూ దశలో డిసిహెచ్ఎస్ అధికారులు కళ్ళు కనబడడం లేదనే కారణంతో, ఆయనకు కేటాయించాల్సిన ఉద్యోగాన్ని ఇచ్చినట్లే ఇచ్చి తిరిగి రద్దు చేశారు. దివ్యాంగుల కోటాలో సంబంధిత డిజబిలిటీ సర్టిఫికేట్, మెరిట్‌ను బట్టి ఆయనకు న్యాయంగా ఉద్యోగం కేటాయించాల్సి ఉన్నా , అనవసరమైన కారణాలను చూపి తిరస్కరించడం అభ్యర్థి కుటుంబాన్ని తీవ్రంగా బాధించింది. ఈ క్రమంలో జిల్లా ప్రభుత్వ వైద్యశాలల సమన్వయ అధికారి తీరుపై రమేష్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. స్పందించిన కలెక్టర్ అర్హుడైన రమేష్ కు ఉద్యోగం ఇవ్వాలంటూ డీసిహెచ్ఎస్ కు ఆదేశాలు జారీ చేశారు. అయినా ఇప్పటివరకు డిసిహెచ్ఎస్ నుంచి ఎటువంటి స్పందన రాకపోవడంతో మనస్థాపానికి గురైన బాధితుడు రమేష్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం నిరసన తెలియజేయడంతో పాటు, తనకు న్యాయం చేయాలని జాయింట్ కలెక్టర్ విద్యాధరికి వినతిపత్రం సమర్పించాడు. స్పందించిన జేసి మాట్లాడుతూ సంబంధిత అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

రాళ్లు తేలిన జాతీయ రహదారులు -నిద్రావస్థలో ఆర్&బి శాఖ

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం గుండా వెళ్లే జాతీయ రహదారులు అధ్వానంగా తయారయ్యాయి రోడ్ల మరమ్మత్తులు చేయకుండా ఆ శాఖ వారు నిద్రావస్థలో ఉన్నారు. రోడ్ల దీనస్థితి గురించి గత కొన్ని రోజులుగా విశాలాంధ్ర దినపత్రికలో అనేక కథనాలు ప్రచురితమయ్యాయి అయినప్పటికీ ఉలుకు పలుకులేని ఆ శాఖ వారు నిద్రావస్థలో ఉన్నట్లు తెలుస్తుంది. జాతీయ రహదారి గుండా ఉన్నటువంటి రోడ్డు ప్రక్కన మట్టి కొట్టుకుపోయి కాలువలను తలపిస్తున్నది. ద్విచక్ర వాహనాలలో వెళ్లేవారు ఫుట్పాత్ నుండి తప్పు దొర్లి పక్కకు ఒరిగితే వారి పరిస్థితి అధోగతిపాలె, జాలారిపల్లి సమీపంలో డ్యాం మధ్యలో మన్ను కొట్టుకుపోయి సురంగంలా ఏర్పడి ఉన్నది. ఈ సమస్య గురించి గతంలో విశాలాంధ్ర దినపత్రికలో ప్రచూరించడం జరిగినది,మండల కేంద్రంలో ఒక డ్యామ్ ను పగులగొట్టి పైపులు వేసుకోవడం జరిగింది. సంబంధిత శాఖ వారికి ఇప్పటికీ ఆ విషయం తెలియదు. ఒకప్పుడు రోడ్లు భవనాల శాఖ వారు ఎప్పటికప్పుడు రోడ్డు ప్రక్కన మట్టిని వేసి గుంతలు ఉండే వాటిని పూడ్చి మరమ్మతులు చేసేవారు, ఎందుకో ఏమో తెలియదు గానీ ఈ మధ్యకాలంలో డ్యాములు నీటికి కుట్టుకుపోయినా, రోడ్డు ప్రక్కన కాలువలుగా ఏర్పడినా, సొంత పనులకు రోడ్డు మధ్యలో ఉన్న డ్యాములు కొట్టేస్తున్న, రోడ్డు ప్రక్కల ఉన్నటువంటి భారీ వృక్షాలను కొట్టి తరలిస్తున్న పట్టించుకోవట్లేదు. అసలు ఈ శాఖకు సంబంధించిన వారు ఉన్నారా,లేరా, ఉంటే ఈ విధంగా ఎందుకు పట్టించుకోవట్లేదు అని రహదారుల్లో ప్రయాణించే ప్రయాణికులు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ వారు మనిషి యొక్క ప్రాణం విలువ తెలుసుకొని ఈ రహదారులలో ప్రమాదాలు జరిగే వరకు ఉండకుండా వెంటనే రోడ్లకు మరమ్మతులు చేయాలని మండల ప్రజలు తెలియజేస్తున్నారు.

నాయుడుపేటలో చిరుజల్లులు..

ప్రజలకు ఊరట..!

విశాలాంధ్ర-నాయుడుపేట: తిరుపతి జిల్లా నాయుడుపేటలో ఆదివారం రాత్రి చిరుజల్లులు పడి వేసవి తాపం తగ్గించాయి. పట్టణవాసులకు ఊరట కలిగించాయి. ప్రస్తుతం గాలి లేనప్పటికీ, గాలులు పెరిగితే మామిడి రైతులకు నష్టం వాటిల్లవచ్చని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నైరుతి రుతుపవనాలు ఈనెల 23న కేరళను తాకే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. గత ఏడాది కంటే ఈసంవత్సరం వర్షపాతం ఎక్కువగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

బైకు అదుపు తప్పి వ్యక్తి మృతి

విశాలాంధ్ర -చౌడేపల్లి : మండలం లోని లద్దిగం గ్రామ పంచాయతి యస్సి కాలనీకి చెందిన శంకరప్ప కుమారుడు సందీప్ (20) లద్దిగం నుండి తిరుపతి వైపు వెళ్తుండగా సింగిరిగుంట ఇరికిపెంట మధ్యలో ద్విచక్రవాహనం అదుపు తప్పి క్రిందపడి అక్కడికక్కడే మరణించాడు. స్థానికులు అదిగమణించి 108 వాహనంలో చౌడేపల్లి ప్రాథమిక ఆసుపత్రికి తీసుకొని వెళ్ళగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యసిబ్బంది తెల్పారు. మృతదేహాన్ని లద్దిగం కు తరలించారు. సోమల పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

చిన్నపాటి వర్షానికి నదులుగా మారిన రహదారులు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :తిరుపతి రూరల్ మండల తహశీల్దార్ కార్యాలయం ముందు చిన్న పాటి వర్షానికే రహదారులు నదులను తలపిస్తున్న పరిస్థితి నెలకొంది. మండల తహశీల్దార్ కార్యాలయం, ఇంటర్మీడియట్ బోర్డు ఆఫీసు, సెంట్రల్ లైబ్రరీ వంటి కీలక ప్రాంతాల వద్ద రోడ్డులు పూర్తిగా నీటమునిగాయి. ఈ ప్రాంతాలైన తహశీల్దార్ కార్యాలయం ఎదురు, బోర్డు ఆఫీసు వద్ద, సెంట్రల్ లైబ్రరీ ముందు చిన్న వర్షానికే నీరు నిలిచిపోవడం తీవ్ర అసౌకర్యానికి దారితీస్తోంది. ద్విచక్ర వాహనదారులు, ఉద్యోగులు, ప్రజలు ఆఫీసులకు వెళ్లడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతీరోజూ ప్రజల రాకపోకలు జరిగే ప్రదేశాలలో మౌలిక సదుపాయాల లోపం వల్ల వర్షాకాలంలో ఇలాంటి పరిస్థితులు తలెత్తుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి పారిశుద్ధ్య పనులు చేపట్టాలని వారు కోరుతున్నారు.

అధికారులు ప్రజా సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర - వెంకటగిరి: వెంకటగిరి మున్సిపాలిటి సుధర్శన్ నగర్ సచివాలయంలో-8 సోమవారం ప్రజా విజ్ఞప్తుల రోజు జరగడం జరిగినది . ఇందులో బాగంగా 14 వ వార్డు కౌన్సిలర్ ఆరి శంకరయ్య ప్రజాల దగ్గరనుండి అర్జీలు స్వీకరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది. ఇందులో భాగంగా ప్రజల దగ్గర నుండి రేషన్ కార్డుల కొరకు అర్జీలు స్వీకరించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేస్తే బాగుంటుందని అలా కాకుండా అలసత్వం వహిస్తే రోజుకి వార్డులో సమస్యలు ఎక్కువ అవుతాయని తమ వార్డు శివారు ప్రాంతంలో ఉండడంతో అనేక ఇబ్బందులు ప్రజలు ఎదుర్కొంటున్నారని అధికారులు సహకరిస్తే అన్ని సమస్యలు తీరిపోతాయని తెలిపారు

పూడిక తీయించిన కార్యదర్శి

విశాలాంధ్ర –చౌడేపల్లి: గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు డ్రైనేజీ కాలువలు పూడిపోయి వర్షపు నీరు కాలువలు పొంగి వీధుల్లో ప్రవహిస్తుండటంతో కార్యదర్శి మహేష్ కుమార్ శానిటేషన్ వర్కర్ల సహాయంతో దగ్గరుండి డ్రైనేజీ కాలువల్లో పూడ్చేందుకు పోయిన మట్టిని తొలగించడం జరిగింది. ఈ సందర్భం గా గ్రామస్తులు మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాలు గా ఎందరో కార్యదర్శులు వచ్చారు,పోయారు,ఐతే ఎవరు కూడా దగ్గరుండి ఇలా శుభ్ర పరిచిన దాఖలా లేదని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

అయమ్మలకు పెండింగ్ జీతాలు చెల్లించాలి

- ఏఐటీయూసీ నేతలు డిమాండ్

విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లా స్కూల్ ఆయమ్మల సమస్యల పైన అయూనియన్ జిల్లా అధ్యక్షురాలు రాధ తులసి అధ్యక్షతన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ కు సోమవారంక వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు నాగరాజు అయమ్మల జిల్లా కార్యదర్శి జయకుమారి మాట్లాడుతూ ,పెండింగ్లో ఉన్న జీతాలు వెంటనే ఇప్పించాలని కలెక్టర్ నుకోరడం జరిగింది. వేసవి సెలవు ఇచ్చినప్పటికీ ప్రతిరోజు పాఠశాల కెళ్ళి పని చేస్తున్నాం వేసవి సెలవులు పూర్తిస్థాయిలో జీతాలు ఇవ్వాలని , ఆయమ్మలకు గుర్తింపు కార్డులు యూనిఫామ్ ఇవ్వాలని కోరారు.ప్రభుత్వం మారిన ప్రతిసారి పని నుంచి తొలగించిన వారిని పనిలో పెట్టుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మీ సమస్యల పైన విద్యాశాఖ అధికారులతో చర్చలు జరిపి పరిష్కరిస్తామని కోరారు. ఈ కార్యక్రమంలో అయ్యమ్మల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జయ కుమారి,రాధా ,కోకిల,లక్ష్మి, హసీనా, తులసి ,రోజా మమత నిర్మలా జయంతి అయాలు పాల్గొన్నారు.

అర్ధగిరిలో హనుమాన్ జయంతి

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం తవనం పలి మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అర్ధగిరి శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో ఈనెల 20వ తేదీ నుండి హనుమాన్ జయంతి ఉత్సవాలు జరుగుతున్నాయి. ఈ స్వామివారికి విశేష పూజ కార్యక్రమం జరుగుతాయని శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ ఈవో తెలిపారు. .ప్రతిరోజు ఉదయం 5 నుండి ప్రారంభమగు సుప్రభాత సేవ అనంతరం సుదర్శన హోమం అభిషేకాలు రాత్రి ప్రాకారంలో ఉత్సవములు ఉంటుందనిఆయన తెలిపారు.

కాసులిచ్చిన కనికరించరా...

ఆరేళ్ళుగా తిరిగి వేసారిన రైతు

విశాలాంధ్ర – బుచ్చినాయుడు కండ్రిగ : ఆ కార్యాలయం చుట్టూ ఎంత తిరిగినా పని కాదు.. ఎన్నిసార్లు అడిగినా సమాధానం ఉండదు. భూమి ఎవరిదనేది ఇక్కడ అనవసరం. కాసులు ఎవరు ఇస్తే వారి పేరుపైన రికార్డులు మారిపోతాయి. ఇదేం అన్యాయం అంటూ నిజమైన లబ్ధిదారులు వెళ్లి అడిగితే పలికే నాథుడు ఉండడు. అంటూ ఆరేళ్లుగా తన పని కోసం కాళ్లు అరిగేలా తిరుగుతున్న పని చేయటం లేదని సోమవారం తహసిల్దార్ శ్రీదేవికి ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో రైతు గంగాధర్ నాయుడు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన తన గోడు వెళ్ళబుచుకున్నాడు. కాటూరు గ్రామ రెవెన్యూ లెక్క దాఖలాలు 1971 సంవత్సరములు సుమారు ఎకరాల 7.25 సెంట్లు సెటిల్మెంట్ భూమి కొనుగోలు చేసేమన్నారు అప్పటినుండి భూమిని సాగు చేస్తూ అనుభవంలో ఉన్నాము. తనకు తెలియకుండా వెబ్ ల్యాండ్ ఆన్ లైన్ లో 5 ఎకరాల భూమిని ముగ్గురు పేర్ల మీద రికార్డులు పొందుపరిచారు. తన పేరుతో ఉన్న భూమిని ఆన్ లైన్ లో తొలగించి మరొకరు పేరు ఆన్ లైన్ లో ఎక్కించారు. ఎక్కించిన పేర్లను తొలగించాలని పలుమార్లు రెవెన్యూ అధికారులు కోరగా, నిమ్మ కి నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారని వాపోయాడు.ఎన్ని అర్జీలు పెట్టినా బుట్టదాఖలే. పనులన్నీ పైసాపైనే నడుస్తున్నాయి. కాసులకు కక్కుర్తిపడి అధికారులు చేసిన తప్పిదాలకు నిజమైన రైతులు నలిగిపోతున్నారు. సదురు విఆర్ఓ కీ సుమారు 6 వేలు రూపాయలు లంచం రూపంలో సమర్పించిన ఫలితం శూన్యం. పైసలు ఇచ్చినా పనిచేయలేని రెవెన్యూ అధికారులు తన దాహానికి రైతులు బలవుతున్నారు. ఏ పని కావాలన్నా డబ్బులు గుంజుతున్నారే తప్ప పైసలు తీసుకున్నక పని చేయకుండా సతాయిస్తున్నారు దీంతో రైతు ఆవేదనకు గురయ్యారు. 2014 సంవత్సరం నుండి ఈ భూమిపై పోరాటం చేస్తున్నప్పటికీ రెండు ప్రభుత్వాలు మారిన నా పని మాత్రం పూర్తికాలేదు. చంద్రబాబు నాయుడు నియోజకవర్గంలోని కుప్పం లో ప్రజావాణి లో ఫిర్యాదు చేసుకున్నప్పటికీ, సమస్య పరిష్కారం కాలేదు, సొమ్ము తీసుకున్న సదరు కాటూరు వి ఆర్ ఓ రేపు మాపు అంటూ కాలయాపన చేస్తూ కాలు అడిగేలా తిప్పించుకుంటున్నారు, పనులన్నీ వదిలేసి రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న పట్టించుకోవడం లేదు. మీరైనా తగున్యాయం చేయండి అంటూ తహసిల్దార్ ని వేడుకున్నాడు. సదరు తహసిల్దార్ సమస్య పరిష్కారం కు పూర్తి అవగాహన చేసుకున్న తర్వాత సమస్య పరిష్కారం చూపుతామని భరోసా ఇచ్చారు.

దళిత విద్యార్థి జేమ్స్ ను కిడ్నాప్ చేసి

హత్యా యత్నానికి పాల్పడిన వారిపై కేసులు నమోదు చేయాలి

విశాలాంధ్ర-పుంగనూరు: తిరుపతి జిల్లాలోని శ్రీ విద్యానికేతన్ ఇంజనీరింగ్ కాలేజీలో థర్డ్ ఇయర్ చదువుతున్న జేమ్స్ ను చంపేందుకు ప్రయత్నించడం దారుణమైన చర్య అని ఈ దుర్మార్గానికి పాల్పడిన రౌడీషీటర్ సాయి రూపేష్, చోటా బ్లేడ్ గ్యాంగ్ లపై కేసులు నమోదు చెయ్యాలని ఎస్సి మోర్చా నాయకులు నరసింహులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుయా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధిత విద్యార్థి జేమ్స్ కు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. రౌడీషీటర్ అండ్ గ్యాంగ్ పై తిరుచానూరు పోలీసులు నామమాత్రపు కేసు నమోదు చెయ్యడం సిగ్గు చేటని, కులం పేరుతో దూషించి చంపేందుకు కుట్ర చేసిన వారిపై హత్యాయత్నం, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. ఈ దుర్మార్గమైన చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ దుర్మార్గానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

వినతులు స్వీకరణ

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు డివిజన్ పరిధిలోని సమస్యలు వీలైనంత త్వరితగతిన పరిష్కరిస్తామని సబ్ కలెక్టర్ రాఘ వేంద్ర మీనా తెలిపారు.గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా ఆయన ప్రజలనుండి వినతులు స్వీకరించారు.ప్రదానంగా భూ సమస్యలు మీద వినతులు స్వీకరించారు. త్వరిత గతిన సమస్యలను పరిష్కారిస్తామన్నారు.

బాలుడిని నిర్బంధించి వెట్టిచాకిరి చేయించుకోవడంపై

ఎస్సీ ఎస్టీ కేసు నమోదు

విశాలాంధ్ర-సత్యవేడు: బాలుడు వెంకటేశ్వర్లు (9)నిర్బంధించి వెట్టిచాకిరి చేయించుకోవడంపై సత్యవేడు పట్టణం దలవాయి అగ్రహారంకు చెందిన నిందితులు ముత్తు, ధనభాగ్యం, రాజశేఖర్ పై స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేశారు. పుత్తూరు డిఎస్పి రవికుమార్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గూడూరు మండలం నెలటూరు సమీపాన చవటపాలెంలో అంకమ్మ కుటుంబం నివసిస్తున్నారు. ఈ నేపథ్యంలో బాతులు మేపడానికి దలవాయి అగ్రహారం చెందిన ముత్తు, ధనభాగ్యం ఇరువురు అంకమ్మతో పాటు వారి కుటుంబ సభ్యులను రెండేళ్ల క్రితం రప్పించుకున్నారు. అంకమ్మతో రెండో భర్త ప్రకాష్ కూడా ఇక్కడకు వచ్చారు. ఈ క్రమంలో ఏడాది తర్వాత అంకమ్మ మొదటి భర్త చనిపోవడంతో దహన సంస్కారాల కోసం సొంత ఊరు చవటపాలెంకు వెళ్లారు. అయితే ఆ సమయంలో బాతులు మేపడానికి ఇచ్చిన అడ్వాన్సును ఇచ్చి వెళ్లాలని ముత్తు నిడదీశారు. దీంతో తన అబ్బాయి వెంకటేష్ను ఇక్కడే వదిలి వెళ్లామని,అడ్వాన్స్ సొమ్ముతో మళ్లీ తిరిగి వస్తామని అంకమ్మతో పాటు కూతురు రామలక్ష్మమ్మ సొంత ఊరుకు వెళ్లడం జరిగింది. అప్పటినుంచి బాలుడు వెంకటేష్తో తరచూ తల్లి అంకమ్మ ఫోన్లో మాట్లాడుతూ ఉండేది. అయితే గత నెలగా తల్లి అంకమ్మతో బాలుడు వెంకటేష్ మాట్లాడకపోవడంతో అనుమానం వచ్చి తల్లి సత్యవేడుకు చేరుకుంది. తన కుమారుడు ఎక్కడ అంటూ తల్లి అంకమ్మ ముత్తును నిలదీసింది. అయితే బాలుడు వెంకటేష్ ఆచూకీ తెలియడం లేదని, ఎక్కడికి వెళ్లాడు గాలింపు చేపట్టామని కులం పేరుతో దూషిస్తూ నిర్లక్ష్యంగా ముత్తు సమాధానం ఇచ్చారు. అయితే దీనిపై తల్లి అంకమ్మకు అనుమానం వచ్చి సోమవారం తన కుమారుడు కనిపించడం లేదని, ముత్తు కుటుంబ సభ్యులు నిర్బంధం, వేధింపుల వల్లే కుమారుడు వెంకటేష్ ఆచూకీ కానరావడం లేదని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీనిపై నిందితులు ముత్తు, ధనభాగ్యం, రాజశేఖర్ పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పుత్తూరు డిఎస్పి రవికుమార్ చెప్పారు. ఈ సమావేశంలో స్థానిక సీఐ మురళినాయుడు, ఎస్ఐ రామస్వామి ఉన్నారు.

నేడు తెదేపా చిత్తూరు నియోజకవర్గ మహానాడు

విశాలాంధ్ర -చిత్తూరు : తెలుగుదేశం పార్టీ చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి మహానాడు కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తెలిపారు. జిల్లా పార్టీ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే మహానాడు కార్యక్రమంలోరాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు వివిధ అంశాలపై చర్చించి తీర్మానాలు చేయ నున్నట్లు చెప్పారు. మధ్యాహ్నం చిత్తూరు నగరపాలక పరిధిలో వార్డు స్థాయి కమిటీల ఎన్నిక చేపట్టనున్నట్లు వివరించారు. మహానాడు కార్యక్రమానికి నియోజకవర్గ పరిశీలకులు పి.సునీల్ కుమార్, మారుతి ప్రసాద్ హాజరుకానునట్లు తెలిపారు. కార్యక్ర మానికి సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, క్లస్టర్, డివిజన్, పంచాయతీ ఇన్చార్జులు, అనుబంధ కమిటీల అధ్యక్ష, కార్యదర్శులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎంపిడిఓ పురుషోత్తం

విశాలాంధ్ర -వెదురుకుప్పం: మండలంలోని మొండివెంగనపల్లి పంచాయతీ పరిధిలోని బండమీద ఇండ్లు గ్రామంలో ఆదివారం పిడుగుపాటుకు గురైన ఇంటిని ఎంపిడిఓ పురుషోత్తం సోమవారం పరిశీలించారు. బాధితులను పరామర్శించారు. వారికి అన్ని విధాలా అండగా ఉంటామని తెలిపారు. అనంతరం బ్రాహ్మణపల్లి పంచా యతీ పరిధిలోని మహేశ్వరపురం ఎన్టీ కాలనీలో హౌసింగ్ లబ్ధిదారులతో మాట్లాడి తదుపరి దశ గృహ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయవలసిందిగా సూచించడం జరిగింది. దిగువ బ్రాహ్మణ పల్లి ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ క్లీనింగ్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ మోహన్ కుమార్, బ్రాహ్మణపల్లి పంచాయతీ కార్యదర్శులు ప్రకాష్, మునికృష్ణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు సమాచారం హక్కు చట్టం బోర్డు ఏర్పాటు

విశాలాంధ్ర-చౌడేపల్లి : మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం లో ప్రారంభం నుంచి ఎన్నిసార్లు విన్న వించుకున్ననూ సమాచారం హక్కు చట్టం 2005 బోర్డు లను ఏర్పాటు చేయమంటే చేయడం లేదు.ఐతే ఈ మధ్య సదరు బోర్డు విషయమై సెంటర్ ఫర్ అక్ఫ్ అండ్ రైట్స్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు ఉత్తరాదికి గీత చర్చించడం జరిగింది.రెండుమూడు రోజుల్లో బోర్డు ఏర్పాటు చేస్తామని మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి లీలా మాధవి తెలియజేశారు. ఈ రోజు కార్యాలయంలో బోర్డు ఏర్పాటు చేశారు.

భారత దేశ సైన్యానికి మద్దతుగా తిరంగా ర్యాలీ

విశాలాంధ్ర-తిరుపతి: సరిహద్దు ప్రాంతంలో కంటికి రెప్పలా అనుక్షణం తమ ప్రాణాలను పణంగా పెట్టి భారత దేశ సరిహద్దులో పహారా కాస్తున్న సైనికులకు, ప్రభుత్వానికి మద్దతుగా మండల కేంద్రంలో పోలీసు స్టేషన్ సర్కిల్ నుండి సైనికుల కు మద్దతుగా సోమవారం కూటమి నాయకులు జాతీయ జెండాతో తిరంగా ర్యాలీ నిర్వహించారు. తీవ్రవాదం నశించాలి మురళి నాయక్ అమ ర్ రహే భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ వైయస్సార్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు అనంతరం ఆటో స్టాండ్ ఆవరణలో మానవహారం నిర్వహించి పాకిస్తాన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి తదితరులు మాట్లాడుతూ పాకి స్తాన్ తీవ్రవాదులను పెంచి పోషిస్తున్నదని వెంటనే పాకిస్తాన్ కు మద్దతు పలుకుతున్న ఇతర దేశాలు తమ మద్దతు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో ఆంజనేయ రెడ్డి, సీతాపతి, రామకృష్ణప్ప, చిన్నికృష్ణ, చలపతి, మహ్మద్ రఫీ, పేపర్ నాగరాజు, దయానిధి, ఆంజనేయులు, రాజసింహ, సుబ్రి, మంజునాథ్, హరీష్, నియాజ్, సతీష్, నాగ, ముజ్జు, పాల్గొన్నారు.

రామచంద్రాపురం టిడిపి అధ్యక్షుడిగా మేకల తిరుమలరెడ్డి

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: రామచంద్రాపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా రాయలచెరువు పేట గ్రామానికి చెందిన మేకల తిరుమలరెడ్డిని తిరిగి రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం మిట్టూరు కమ్యూనిటీ హాల్లో టిడిపి సంస్థాగత ఎన్నికల పరిశీలకులు వి.గణపతి నాయుడు, భాస్కర్ రెడ్డి, ఒంటి మునిశేఖర్ రాయల్ మండల టిడిపి కమిటీని ప్రకటిం చారు. మండల టిడిపి ఉపాధ్యక్షులుగా కే.గిరిధర్ రెడ్డి, టి.మురళీమోహన్ నాయుడు, ప్రధాన కార్యదర్శిగా రావిళ్ళ గిరినాయుడు, కార్యనిర్వాహక కార్యదర్శులుగా ఎన్.కమలాకర్ రెడ్డి, కె.రాఘవేంద్ర నాయుడు, టీ.వెంకటేష్ రెడ్డి, కార్యదర్శులుగా పంతల వెంకటేష్ నాయుడు, సి రవి ప్రసాద్, వాసు యాదవ్, కోశాధికారిగా మధుసూదన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా ఎం.తిరుమలరెడ్డి 2019 నుండి ప్రతిపక్షంలో వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు వ్యతిరేకంగా, పోరాటాలు, ఆందోళనను చేపట్టి పార్టీ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు... మండలంలో అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పార్టీని సమర్థవంతంగా నడిపించారు.దొంగ ఓట్ల తొలగింపులో తీవ్ర ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. టిడిపి సభ్యత్వ నమోదులో మంచి ప్రతిభను కనబరిచారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే పులివర్తి నాని విజయానికి ఆయన అహర్నిశలు కృషి చేసి, టిడిపికి 4300 ఓట్లు మెజార్టీని సాధించారు. మండల టిడిపి అధ్యక్షుడిగా మేకల తిరుమలరెడ్డి పనితీరును గుర్తించి ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్ (నాని) మండల నాయకులు తిరిగి రెండవసారి అధ్యక్ష పదవికి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల టిడిపి కమిటీలో కష్టపడిన ప్రతి నాయకులను గుర్తించి పదవులు కట్టబెట్టినట్లు పరిశీలకులు వి.గణపతి నాయుడు తెలిపారు. నూతన కమిటీ సభ్యులకు మండల నాయకులు దుశ్శాలువులతో సన్మానించి పుష్ప గుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి సీనియర్ నాయకులు టిడిపి మాజీ అధ్యక్షుడు ఈ ఉమాపతి నాయుడు, మాజీ ఎంపీపీ టీ.కేశవులు నాయుడు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఎన్ చిన్నబాబు, చేకూరి జనార్దన్ చౌదరి, పసుపులేటి విజయ్ కుమార్, కె నరసింహారెడ్డి, సురేష్ నాయుడు, కె.ధనంజయ చౌదరి, లెక్కల మహేష్ నాయుడు, దినేష్ చౌదరి, కే.ముద్దుకృష్ణారెడ్డి చిరంజీవి, బండి విజయ్ కుమార్ రెడ్డి, ఆకా దేవరాజులు, బి.రమణారెడ్డి, నాగభూషణం, మహిళా నాయకురాలు సుగుణమ్మ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కెఈసి, ఐసిటి అకాడమీ ఆధ్వర్యంలో ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం

విశాలాంధ్ర - కుప్పం : కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ మరియు ఐసిటి అకాడమీ ఆధ్వర్యములోఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ అనే అంశంపై ,వారం రోజులపాటు నిర్వహించే ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ లో సోమవారం నుండి ప్రాంభమయినది. ఈ కార్యక్రమానికి కె ఈ సి వైస్ చైర్మన్ డా. ఎన్ . సునీల్ రాజ్ ముఖ్య అతిధిగా హాజరయినారు .ఆయనమాట్లాడుతూ టెక్నాలజీ రంగంలో అభివృద్ధి మన జీవితాన్ని చాలాసులభతరం చేస్తోందిని . ఈరోజు ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ గురించి చాలాతక్కువ మందికి తెలుసు అని. భవిష్యత్తులో ఈ టెక్నాలజీ మన జీవితంలోఒక ముఖ్యమైన భాగం కానుందని , ఇందుకు సంబంధించి ఎన్నోపరిశోధనలు, ప్రయోగాలు జరుగుతున్నాయని , ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వచ్చినతర్వాత మన జీవన విధానంలో పెను మార్పు కనిపిస్తుందని తెలిపారు . ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ఒక కొత్త రకమైన టెక్నాలజీ, ఈ టెక్నాలజీ ఎలా పనిచేస్తుంది అని అధ్యాపకులుగా మీరు తెలుసుకోవడం ఆవశ్యమని తెలిపారు.ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ అనేది టెక్నాలజీ డేవలప్మెంట్, దీనిలోనెట్వర్కింగ్ ద్వారా ఎన్నో గాడ్జెట్లు కనెక్ట్ చేయబడతాయని గాడ్జెట్లుఒకదానితో ఒకటి కనెక్ట్ అవుతాయి ఇంకా డేటా ఒకదానితో ఒకటి మార్పిడిచేసుకుంటాయని , ఇంకా అన్ని డివైజెస్ మధ్య ఇంటిగ్రేషన్ తెస్తుందని,ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ రాకతో భవిష్యత్తులో స్మార్ట్ హౌమ్‌లు ఉంటాయని తెలిపారు ఈ కార్యక్రమములో పాల్గొన్న ఐసిటి అకాడమీ రీజినల్ మేనేజర్ నగేష్మాట్లాడుతూ ఈ కార్యక్రమములో శివ గోపాల్ ,కళాశాలప్రిన్సిపాల్ డా .సుధాకరబాబు, వైస్ ప్రిన్సిపాల్ డా .భాస్కరన్ , డా.కోదండరామయ్య ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్జి.జయకుమార్ ,వివిధ విభాధిపతులు ,పి ఆర్ ఓ ప్రవీణ్ కుమార్ ,అధ్యాపకులు పాల్గొన్నారు.

టయోటా కిర్లోస్కర్ మోటార్లో మెగా సమ్మర్ సెలబ్రేషన్

విశాలాంధ్ర-తిరుపతి: వేసవిని పురస్కరించుకుని టయోటా కిర్లోస్కర్ మోటర్ మెగా సమ్మర్ సెలబ్రేషన్ ప్రారంభించినట్లు ఆ సంస్థ సౌత్ రీజియన్, చీఫ్ రిప్రజెంటేటివ్ - వైస్ ప్రెసిడెంట్, వైస్‌లైన్ సిగామణి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఇది దక్షిణ భారతదేశంలోని అధీకృత టొయోటా డీలర్‌షిప్‌లలో అందుబాటులో ఉంటుంది. కొత్త కారు కొనడం, ఉన్న కార్లకు సర్వీసింగ్ చేయడం, సర్టిఫైడ్ యూజ్డ్ కార్లను గుర్తించటం, వాహన ఉపకరణాలను అప్‌గ్రేడ్ చేయడం, ఆకర్షణీయమైన డీల్‌ను పొందటం దీనితో సాధ్యమవుతుందన్నారు. ఈ మెగా సమ్మర్ సెలబ్రేషన్ ఆంధ్రప్రదేశ్, కర్నాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణలలో టయోటా అధీకృత డీలర్‌షిప్‌లలో అందు బాటులో ఉంటుందని పేర్కొన్నారు. మా లక్ష్యం అసాధారణమైన వాహనాలను అందించడంపై మాత్రమే కాదు, ప్రతి కస్టమర్ టచ్ పాయింట్‌ను సౌలభ్యం, సంరక్షణ, సంతృప్తితో పెంచడానికి కట్టుబడి ఉండటం. 'మెగా సమ్మర్ సెలబ్రేషన్'తో, టొయోటా యాజమాన్య అనుభవానికి మరింత విలువను తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. ఈ వేడుకలో భాగంగా, మేము ఉచిత కార్ హెల్త్ చెకప్‌ను కూడా అందిస్తున్నాము, తద్వారా కస్టమర్లు నమ్మకంగా, ఉత్సాహంగా, మనశ్శాంతితో వేసవిలోకి డ్రైవ్ చేయవచ్చు అని అన్నారు. వినియోగదారుల దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆధార్ సేవల కోసం పడిగాపులు గాస్తున్న ప్రజలు

విశాలాంధ్ర-నాయుడుపేట: తిరుపతి జిల్లా నాయుడుపేటలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ నమోదు కేంద్రంలో సర్వరు పనిచేయక ఆధార్ నమోదుకు,మార్పులు చేర్పులకు పడిగాపులు గాస్తున్న ప్రజలు, సర్వర్ మొరాయిస్తుండడంతో ఏమీ చేయలేక ఉసూరు మంటున్న ప్రజలు.

వ్యక్తి అనుమానాస్పద మృతి

విశాలాంధ్ర-నాయుడుపేట: తిరుపతి జిల్లా నాయుడుపేట టౌన్, మంగపతి నాయుడు నగర్‌లో గత కొద్ది కాలం నుండి పోతల గణేష్ నరసింహమూర్తి (38),తన కుటుంబ సభ్యులతో కలిసి నివాసముంటూ, అరబిందో కంపెనీలో పనిచేస్తున్నారు. ఈ క్రమంలో 18న రాత్రి 12.00 గంటలకు బాత్రూమ్ కి అని లేచి క్రింద పడటం వలన చనిపోయారు. మృతుడు మరణంపై అనుమానం ఉన్నట్లు తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ట్రాఫిక్కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు : ఎస్ఐ సుబ్బారావు

విశాలాంధ్ర-వెంకటగిరి : వెంకటగిరి పట్టణంలోని వాహనదారులు దుకాణదారులు ట్రాఫిక్కుకు అందరాయణం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని వెంకటగిరి ఎస్ఐ సుబ్బారావు తెలిపారు వెంకటగిరి పట్టణంలో సోమవారం రోడ్డుపై అడదిడ్డంగా ట్రాఫిక్ కి అడ్డంగా పలు వాహనాలను తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేని ఆటోలను పోలీస్ స్టేషన్ కి తరలించారు ట్రాఫిక్కు అంతరాయం లేకుండా ప్రజలు వాహనాలను నిలుపుకోవాలని కోరారు.

అర్జీల పై ప్రత్యేక ప్రత్యేక శ్రద్ధ చూపాలి

కలెక్టర్ ప్రజా వేదికకు 257 అర్జీలు

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను అత్యంత ప్రాధాన్యతతో సకాలంలో అర్థవంతంగా పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం తిరుపతి కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన పిజిఆర్ఎస్ లో జిల్లా కలెక్టర్ అర్జీదారుల సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. జిల్లాలోని అధికారులతో వర్చువల్ విధానంలో మాట్లాడుతూ కొన్నిటిని పుష్కరించారు. ఈ సందర్భంగా పిజిఆర్ఎస్ అర్జీలను నిర్ణీత గడువులోపు పరిష్కరించాలి అని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్,డిఆర్ఓ నరసింహులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.శాఖల వారీగా అర్జీల వివరాలు : రెవెన్యూ -155, పౌర సరఫరాల శాఖ -8, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ -10, ఎస్ఎస్ఎల్ఆర్ -12, పంచాయితీరాజ్ -21, విద్యా శాఖ -3, మెప్మా -5, విద్యుత్ శాఖ -3, నేషనల్ హైవే -3, పోలీస్ -14, స్కిల్ డెవలప్మెంట్ -2, ఎంప్లాయిమెంట్ -3, ఆచార్య ఎన్జీరంగా యూనివర్సిటీ -1, దేవాదాయ శాఖ -1, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ -1, బిసి కార్పొరేషన్ -1, టిటిడి -2, రూరల్ డెవలప్మెంట్ -1, రోడ్లు, భవనాలు -2, ఆర్టీసీ -1, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ -1, వికలాంగుల శాఖ -1, వ్యవసాయ శాఖ -1, స్పోర్ట్స్ -1, ఎస్సి వెల్ఫేర్ -1, ఎస్సి కార్పొరేషన్ -2, ఎపిఎస్ డబ్ల్యూ ఆర్ఈఐఎస్ -1 మొత్తం 257 వినతులు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

మన మిత్ర ప్రజల చేతిలో

సచివాలయం సిబ్బందికి స్టాండ్స్ అందజేసిన కలెక్టర్

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుపతి జిల్లాలోని 691 సచివాలయాలకు వాట్సాప్ మన మిత్ర, ప్రజల చేతిలో ప్రభుత్వ సేవలు అని స్టాండ్స్‌ను జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ సచివాలయం సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, డిఆర్ఓ నరసింహులు, జీఎస్డబ్ల్యూఎస్ అధికారి జి.వి.నారాయణరెడ్డి, జీఎస్డబ్ల్యూఎస్ జిల్లా కోఆర్డినేటర్ జగదీష్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో స్టాండింగ్ కమిటీ

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని భారత పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులు సోమవారం ఉదయం దర్శించుకున్నారు. అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయాధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వారికి ఆలయం వద్ద ఆలయ డిప్యూటీ ఈవో హరింద్రనాథ్, ఏఈఓ దేవరాజులు, సూపరింటెండెంట్ రమేష్, ఏవిఎస్వో సతీష్ కుమార్, వి.ఐ. రాము, ఇన్స్పెక్టర్లు సుబ్బారాయుడు, సుభాస్కర్ నాయుడు, చలపతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడండి

కమిషనర్ ఎన్.మౌర్య

విశాలాంధ్ర-తిరుపతి: వర్షాలు కురుస్తున్న తరుణంలో నగరంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు తగు చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. డయల్ యువర్ కమిషనర్ కి ఫోన్ ద్వారా 10 మంది సమస్యలు తెలుపగా, 32 మంది నేరుగా వచ్చి కమిషనర్ కు వినతులు అందజేశారు. శ్రీనివాసపురం వద్ద డ్రైనేజీ కాలువ పనులు చేయాలని డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భూపాల్ హౌసింగ్ నందు నీరు వృథా చేస్తున్నారని, ఒకే సమయంలో నీరు సరఫరా చేయాలని, మా ఇంటి వద్ద ప్రమాదకరంగా ఉన్న చెట్లు తొలగించాలని, భవానీ నగర్ నందు డ్రైనేజీ కాలువ మరమ్మతులు చేపట్టాలని, గెస్ట్ లైన్ డేస్ హోటల్ సమీపంలో మాస్టర్ ప్లాన్ రోడ్డులో భూమి కోల్పోయాను టిడిఆర్ బాండ్ ఇప్పించాలని, సాయి విష్ణు లేఔట్ నందు తుడా రోడ్డులో ఆక్రమణ నిర్మాణాలు తొలగించాలని, రైల్వే స్టేషన్ వద్ద తమ బంక్ తొలగించారు, బ్యాంక్ ఆఫ్ బరోడా పక్కన ఏర్పాటు చేసుకుంటానని కోరారు, వీధి వ్యాపారుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటియుసి నాయకులు కోరారు. ఆయా విభాగాల అధికారులు వెంటనే సమస్యలు పరిష్కరించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, మేనేజర్ హాసీమ్, ఏసిపిలు బాలాజి, మూర్తి సర్వేయర్ కోటేశ్వర రావు, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో స్వర్గీయ నీలం సంజీవ రెడ్డి 112వ జయంతి

విశాలాంధ్ర-తిరుపతి: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఈరోజు భారత ఆరవ రాష్ట్రపతి, విశ్వవిద్యాలయ స్థాపనలో కీలక పాత్ర పోషించిన శ్రీ నీలం సంజీవ రెడ్డి 112వ జయంతిని ఘనంగా నిర్వహించింది. మే 19, 1913న ఆంధ్రప్రదేశ్‌లోని నాటి అనంతపురం జిల్లా ఇల్లూరులో జన్మించారు. వారు రాయలసీమ ప్రాంతంలో ఉన్నత విద్య అవసరాలను తీర్చడానికి 1954లో యస్వీయూ పునాది వేయడంలో అప్పటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులుతో కలిసి కీలక పాత్ర పోషించారు. వారు విశ్వవిద్యాలయం కోసం చేసిన విశేష కృషికి గుర్తింపుగా, యస్వీయూ ఫిబ్రవరి 14, 1958న జరిగిన మొదటి స్నాతకోత్సవంలో ఆయనకు గౌరవ డాక్టరేట్ ఆఫ్ లా డిగ్రీని ప్రదానం చేసింది. యస్వీయూ ఉపకులపతి ఆచార్య అప్పారావు, నీలం సంజీవ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన దార్శనిక నాయకత్వం విశ్వవిద్యాలయానికి పునాది వేయడమే కాకుండా ఈ ప్రాంతంలోని భవిష్యత్ తరాలకు విద్యా పథాన్ని కూడా రూపొందించారని, ఆయన వారసత్వానికి మనం ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు. రిజిస్ట్రార్, ఆచార్య ఎం.భూపతి నాయుడు, శ్రీ రెడ్డిని ప్రజా సేవకు విద్యాభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప రాజనీతిజ్ఞుడిగా గుర్తు చేసుకున్నారు. వారి నిబద్ధత, విలువలు తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ ఇంజనీర్ ఇన్‌చార్జ్ శ్రీ తాండవ కృష్ణ, ఇతర విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు నివాళులు అర్పించారు.

వైభవంగా ముగిసిన శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి వసంతోత్సవాలు

విశాలాంధ్ర-చంద్రగిరి: శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో మూడు రోజుల పాటు జరిగిన వసంతోత్సవాలు సోమవారం ఘనంగా ముగిశాయి. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం, సహస్రనామార్చన నిర్వహించారు. వసంతోత్సవములు ప్రాముఖ్యత : శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి వారికి శ్రీవిశ్వావసు నామ సంవత్సరం, వైశాఖ మాసంలో త్రయాహ్నిక దీక్షతో ఈ మూడు రోజులు శ్రవణ నక్షత్రం నాడు పరిసమాప్తి అయ్యే విధంగా వసంతోత్సవ సేవ వైఖానసాగ మోక్తంగా వసంతోత్సవాలను నిర్వహిస్తారు. వసంత ఋతువులో ప్రకృతి ద్వారా ఆవిర్భవించిన ఫలములు, పుష్పములు స్వామికి సమర్పించి సర్వజగద్రక్షకుడిగా సర్వాంతర్యామిగా స్వామిని ప్రార్థించి ఆ శ్రీనివాసుని దివ్యానుగ్రహం పొందుటయే ఈ వసంతోత్సవం యొక్క అంతరార్థం. ఉదయం 8.30 నుండి 9.00 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామివారి ఉత్సవమూర్తులు, శ్రీసీతారామ లక్ష్మణ, ఆంజనేయ స్వామి, రుక్మిణి, సత్యభామ సమేత శ్రీకృష్ణుని ఉత్సవమూర్తులను వసంత మండపంలోకి వేంచేపు చేసి ఆస్థానం నిర్వహించారు. మధ్యాహ్నం 1.45 నుండి 3.30 గంటల వరకు ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం వైభవంగా జరిగింది. ఇందులో ముందుగా విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, రాజోపచారం నిర్వహించారు. అనంతరం ఛత్ర చామర వ్యజన దర్పణాది నైవేద్యం, ముఖ ప్రక్షాళన, ధూపదీప నైవేద్యం చేపట్టారు. అర్ఘ్యపాద్య నివేదనలో భాగంగా క్షీర (పాలు), దధి (పెరుగు), మధి(తేనె), నారికేళం (కొబ్బరినీళ్లు), హరిద్రోదకం (పసుపు), గంధోధకం (గంధం)తో స్నపనం నిర్వహించారు. వీటిని చక్రధార, శంఖధార, సహస్రధార, మహాకలశాభిషేకాలను వైఖానస ఆగమయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలసూక్తం, విష్ణుసూక్తం, దశ శాంతి మంత్రములు, తైత్తరీయ ఉపనిషత్తు, దివ్య ప్రబంధములో అభిషేక సమయంలో అనుసంధానము చేసే నిరాట్టమ పాశురాలను అర్చకులు పఠించారు. ఈ వేడుకలో ఒకో క్రతువులో ఒక మాల వంతున మొత్తం ఏడు రకాల మాలలను స్వామి, అమ్మవార్లకు అలంకరించారు. ఇందులో కురువేరు (వట్టివేరులో ఒకరకం), వట్టివేరు, రోజా, మల్లె, సంపంగి, గులాబి, దవణం, తులసి మాలలు స్వామి, అమ్మవార్లకు అలంకరించారు. కాగా సాయంత్రం 6 నుండి 7 గంటల వరకు ఊంజల్ సేవ, రాత్రి 7 నుండి 8 గంటల వరకు స్వామి, అమ్మవార్లు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డిప్యూటీ ఈవో పి.వరలక్ష్మీ, ఏఈవో ఎం.గోపినాథ్, సూపరింటెండెంట్ వి.రమేష్ బాబు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు డి.మునికుమార్, ఎం.ధోనీ శేఖర్, భక్తులు పాల్గొన్నారు.